ప్రజాశక్తి
మంగళవారం 10 సెప్టెంబర్ 2024 5 విజయనగరం

దిగువ గ్రామాలు అప్రమత్తం ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-గంట్యాడ

భారీ వర్షాలు కారణంగా పెద్ద ఎత్తున తాటిపూడి జలాశయానికి నీరు వచ్చి చేరుతున్నందున, పరిస్థితిని పరిశీలించేందుకు తాటిపూడి జలాశయాన్ని ఎస్‌పి వకుల్ జిందాల్ పరిశీలించారు. తాటిపూడి జలాశయం గేట్లు తెరిచినందున దిగువ ప్రాంతంలో నీటి ప్రవాహంకు గురయ్యే గ్రామాలను అప్రమత్తం చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని గంట్యాడ పోలీసులను ఆదేశించారు. తుపాను వలన ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 24/7 సహాయం అందించేందుకు పోలీసు కంట్రోల్‌రూంలో ల్యాండు నంబరు 08922-224455, సెల్ నంబరు 9121109483 లను జిల్లా ఏర్పాటు చేశారు. ఈ ఫోను నంబర్లు నిరంతరం పని చేసి, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు పోలీసు సిబ్బందిని,అధికారులను అందుబాటు ఉంచామని ఎస్‌పి తెలిపారు.

వీడని ముంపు కష్టాలు

- కొట్టుకుపోయిన పారాది కాజ్ వే
- నిలిచిన రాకపోకలు
- నందిగామ గ్రామంలోకి వరద నీరు
- వేపాడలో అనంత చెరువుకు గండి
- ఎక్కడికక్కడ పునరుద్ధరణ చర్యలు
- జిల్లా అంతటా 28మి.మీ. వర్షం

జిల్లాలో వర్షాలు కొనసాగు తున్నాయి. సోమవారం పది మండలాల్లో 28మి.మీ. వర్షం కురిసింది. అత్యధికంగా రేగిడి మండలంలో 6.2మి.మీ వర్షం పడింది. మరోవైపు వరద ముంపు కష్టాలు పలు ప్రాంతాల్లో కొన సాగాయి. పారాది కాజ్‌వే కూలి పోవడంతో అటువైపు రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల చెరువులు గండ్లుపడ్డాయి.

కొట్టుకుపోయిన పారాది కాజ్‌వే

బొబ్బిలి : భారీ వర్షాలకు పారాది కాజ్ వే కొట్టుకుపోయింది. పారాది వంతెన కుంగడంతో వాహనాలు రాకపోకల కోసం కాజ్‌వే నిర్మించారు. వేగావతి నది ఉధృతంగా ప్రవహించడంతో కాజ్‌వే కూడా సోమవారం కొట్టుకుపోయింది. వర్షాలకు కాజ్ వే పైనుంచి వరదనీరు ప్రవహిస్తుండటంతో భారీ వాహనాలను తెర్లాం, బాడంగి మండలాలు మీదుగా దారి మళ్లించారు. అయినప్పటికీ కాజ్‌వే కూడా కొట్టుకుపోవడంతో వరద ఉధృతి తగ్గినా వాహనాల రాకపోకలకు అవకాశం లేదు. వర్షాలు తగ్గిన వెంటనే కాజ్ వే బాగు చేయాలని, నూతన వంతెన పనులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రాకపోకలకు అంతరాయం

వేపాడ : మండలంలో గత మూడురోజులుగా పడుతున్న వర్షాల కారణంగా సోంపురం జంక్షన్ రైల్వే అండర్ బ్రిడ్జి దిగువ నుంచి వెళ్లే మార్గం వర్షపు నీటితో నిండిపోవడంతో మండల కేంద్రానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా సోమవారం ఉదయం ప్రభుత్వ కార్యాలయాలకు విధి నిర్వహణ కోసం వెళ్లే సిబ్బంది అండర్ బ్రిడ్జి దాటేందుకు ఇబ్బందులు పడ్డారు.

అండర్‌బ్రిడ్జి లోపల ప్రవహిస్తున్న వరద నీరు

అనంత చెరువుకు గండి

మండలంలోని నల్లబెల్లి గ్రామంలోని అనంత చెరువుకు వర్షాలు కారణంగా ఆదివారం అర్ధరాత్రి గండి పడింది. ఈ చెరువు ప్రాంతాన్ని ప్రత్యేకాధికారి లక్ష్మీనరసింహం, తహశీల్దార్ డి. సన్యాసి నాయుడు, ఎంఆర్‌ఐ రామలక్ష్మి, విఆర్‌ఒలు సోమవారం పరిశీలించారు.

బలిజిపేట రోడ్డుపై కూలిన భారీ వృక్షం

బొబ్బిలి : బలిజిపేట రోడ్డులో యుద్ధ స్తంభం వద్ద రోడ్డుపై భారీ వృక్షం కూలిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు భూమి నానిపోవడంతో రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో గొల్లవీధికి చెందిన యువకుడు సాయికిరణ్ మోటారు సైకిల్ వస్తున్నాడు. అతడికి ఎటువంటి గాయాలు తగలకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మోటారు సైకిల్ చెట్టు కింద ఉండిపోయింది. రోడ్డుపై చెట్టు కూలడంతో రాకపోకలు స్తంభించాయి.

చెక్ డ్యామ్ కొట్టుకుపోవడంతో దిగువకు పోతున్న నీరు

కొట్టుకుపోయిన చెక్ డ్యాం

పూసపాటిరేగ: భారీ వర్షాలకు పైనుంచి వరద రావడంతో మండలంలోని పూసపాటి పాలెం రౌతు తవిటి నాయుడు కల్లాల వద్ద ఉన్న చెక్ డ్యామ్ కొట్టుకుపోయింది. దీంతో నీరంతా చంపావతి నదిలోకి కలిసిపోతుంది. చెక్ డ్యాం కొట్టుకుపోవడంతో రైతుల తీవ్ర ఆందోళన చెందు తున్నారు. గ్రామంలో వరి పంట కు అవసరమైన నీరు లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చెక్ డ్యాం మరమ్మతులు చేయించాలని సర్పంచ్ రౌతు స్వామినాయుడుతో పాటు రైతులు కోరుతున్నారు.

తీరమంతా ప్రశాంతం

వర్షాలకు తీర ప్రాంతం ప్రశాంతంగా ఉంది. కనిమెళ్లలో ఇల్లు స్వలంగా కూలిపోవడంతో టిడిపి నాయకులు మహంతి చిన్నంనాయుడు, మహంతి శంకారావు, పతివాడ తమ్మునాయుడు సందర్శించారు. పూసపాటిరేగలో పూర్తిగా నిండిన గుండాం చెరువును ఎంపిడిఒ రాధికతో పాటు పంచాయతీ విస్తరణాధికారి శ్రీనివాసరావు సందర్శించారు. వర్షం పడితే గండి పడే అవకాశం ఉన్నందును ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు.

నందిగామలోకి వరద నీరు

తెర్లాం : వర్షాలతో మండలంలోని నందిగామ గ్రామంలోకి వరద నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాలు పడిన ప్రతిసారి లక్ష్మనాయుడు చెరువు నుంచి చౌదరి చెరువుకు వెళ్లే కల్వర్టు వద్ద నీటి ప్రవాహం అధికంగా కావడంతో వరద నీరు గ్రామంలోకి వచ్చేస్తుంది. వరద నీరు రెండు ఇళ్లల్లోకి వెళ్లడం వల్ల వారికి స్థానిక పాఠశాలలో పునరావాసం కల్పించారు. ఈనేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే బేబినాయన గ్రామాన్ని పరిశీలించారు. కల్వర్టును బాగు చేసి గ్రామంలోకి నీరు రాకుండా చేయాలని ఏళ్ల తరబడి కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ హేమంత్‌కుమార్, ఎంపిడిఒ ఎస్ రామకృష్ణ, ఇరిగేషన్ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

మద్దువలస రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అంబేద్కర్

ప్రాజెక్టు వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

వంగర, సంతకవిటి మండలాల్లో కలెక్టర్ పర్యటన : మద్దువలస ప్రాజెక్టు పరిశీలన

ప్రజాశక్తి-వంగర, సంతకవిటి

జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఇంకా అప్రమత్తంగానే ఉన్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. మరో 24 గంటలపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రత్యేక అధికారులంతా మండలాల్లోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు. వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడా పెద్దగా నష్టం వాటిల్లలేదని చెప్పారు. గెడ్డలు, వాగులు, కాజ్ వే ల వద్ద కాపలా ఉంచి, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సోమవారం వంగర, సంతకవిటి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మద్దువలస రిజర్వాయర్‌ను పరిశీలించారు. నీటి మట్టం, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో గురించి ప్రాజెక్ట్ ఇఇ హెచ్ మన్మథరావును అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్ ఫ్లో ను బట్టి నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి సందీప్ కుమార్, ఆర్‌డిఒ బి.శాంతి, తహశీల్దార్ ధర్మరాజు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం సంతకవిటి మండలంలో కలెక్టర్ పర్యటించారు. సాయన్న గెడ్డ ఛానల్ వల్ల ముంపునకు గురైన రామారాయపురం, మంతిన, పోతిరి గ్రామాల పంట పొలాలను రామారాయపురం వద్ద కలెక్టర్ పరిశీలించారు. అక్కడి పరిస్థితిని రాజాం ఎంఎల్ఎ కోండ్రు మురళీమోహన్ కలెక్టర్ కు వివరించారు. సుదీర్ఘ కాలంగా ఈగెడ్డ వల్ల రైతులు నష్టపోతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనాలని ఎంఎల్ఎ కోరారు. రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలు తగ్గిన వెంటనే ఛానల్లో పూడిక తీత పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. ఎంపిపి జి.అప్పలనాయుడు, మండల ప్రత్యేక అధికారి బి.సుధాకరరావు, తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎఒ నవీన్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వరి పంట మునక

డెంకాడ: మండలంలో 10 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైందని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు తెలిపారు. పినతాడివాడ, మోదవలస గ్రామాల్లో మునిగిన వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. జిల్లాలో వరి పంటకు పెద్దగా ఏమి నష్టం వాటిల్ల లేదని, ఈ వర్షాలు వరి పంటకు బాగా అనుకూలమైనవని చెప్పారు. ఇంకా వర్షం ఎక్కువైతే వరి పంటలు నీటమునిగే ప్రమాదం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎఒ ఇ. నిర్మల, సర్పంచ్ లంక లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పల్లె భాస్కరరావు, ఆర్‌బికె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మోదవలస వద్ద ముంపునకు గురైన రహతదారి

సమీపిస్తున్న ఇ-క్రాప్ నమోదు గడువు

- 15వరకు నమోదు
- ఈనెలాఖరు నాటికి జాబితా ఖరారు
- ఇప్పటి వరకు 70శాతం నమోదు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఇ-క్రాప్ నమోదు గడువు సమీపిస్తోంది. ఈనెల 15 వరకు మాత్రమే నమోదు ప్రక్రియ ఉంటుందని, ఆ తరువాత జాబితాలను సిద్ధం చేసుకుని, నెలాఖరు నాటికి గ్రామ సభల్లో ప్రవేశపెడతామని అధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో ఇ-క్రాప్ బుకింగ్ ముమ్మరంగానే సాగుతోంది. ప్రస్తుతం రైతులు ప్రభుత్వ సబ్సిడీని పొందాలన్నా, చివరకు పంటల బీమా వర్తించాలన్నా, కనీస మద్దతు ధర పొందాలన్నా ప్రభుత్వం ఇ-క్రాప్ నమోదు తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని వ్యవసాయ శాఖ సహాయకులు ఇ-క్రాప్ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలన్నీ కలిపి సుమారు 3.61లక్షల మేర సాగైంది. ఇందులో అత్యధికంగా 2,82,143 ఎకరాల మేర సాధారణ విస్తీర్ణం కాగా, ఇప్పటి వరకు 2,46,002 ఎకరాల్లో సాగు కనిపిస్తోంది. ఈ సంగతి కాస్త అటుంచితే..... వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణంలో 70శాతం (2,52,421 ఎకరాలు) మేర ఇప్పటి వరకు ఇ-క్రాప్ నమోదు చేశారు.



ఇ-క్రాప్ నమోదు చేస్తున్న విఎఎ

మరోవైపు సమయం దగ్గర పడుతోంది. ఈనేపథ్యంలో గ్రామాల్లోని రైతులంతా సచివాలయం పరిధిలోని వ్యవసాయ శాఖ సహాయకులను సంప్రదించి నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈనెల 15లోపు ఇ-క్రాప్ నమోదు చేసుకోవాల్సివుంది. ఆ తరువాత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం డేటా ఎంట్రీ మొదలవుతుంది. ఈనెల 30నాటికి జాబితా ఖరారు చేసి గ్రామ సభల్లో ప్రవేశపెడతారు. అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం తుదిజాబితాను ప్రభుత్వానికి నివేదిస్తారు. ఈనేపథ్యంలో 30శాతం నమోదుకు మరో ఆరు రోజులు మాత్రమే ఉందని, రైతులు త్వరపడాల్సివుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

బాధిత కుటుంబానికి వైసిపి రూ. 5 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

అచ్చుతాపురం వద్ద ఫార్మా కంపెనీ దుర్ఘటనలో మృతి చెందిన మండలంలోని గొల్లపేటకు చెందిన బమ్మిడి ఆనందరావు కుటుంబానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. ఫార్మా బాధిత కుటుంబాలకు వైసిపి అధ్వర్యంలో రూ.5 లక్షలు చొప్పున పరిహారం అందిస్తామని మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మృతునికి కుటుంబాన్ని అప్పలనాయుడు పరామర్శించి చెక్కును అందజేసారు. పరిహారంగా వచ్చిన మొత్తాన్ని పిల్లలు భవిష్యత్తు కోసం వినియోగించాలని సూచించారు. ఆయనతో పాటు మండల పార్టీ నాయకులు మహంతి శ్రీనివాస రావు, మహంతి జనార్ధన రావు, పుప్పాల లక్ష్మినారాయణ, బొల్లి రమేష్, లంకలపల్లి రాజారావు, గుజ్జు సురేష్‌రెడ్డి, టొంపల సీతారాం, వాసుపల్లి అప్పన్న పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న మాజీఎమ్మెల్యే బడ్డుకొండ

అప్రమత్తంగానే ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం కోట

భారీ వర్షాల ప్రభావం తగ్గినప్పటికీ జిల్లాలోని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో గత రెండు రోజులుగా గ్రామం నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అంతా అప్రమత్తంగా వ్యవహరించి ముందు జాగ్రత్తలు చేపట్టిన కారణంగా భారీవర్షాల కురిసినప్పటికీ ఎలాంటి ఘటనలకు తావులేకుండా నివారించగలిగామని అన్నారు. జిల్లా లోని మండల, జిల్లా స్థాయి అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ భారీ వర్షాల అనంతరం చేపట్టిన సహాయక చర్యలపై సోమవారం టెలి కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ముఖ్యంగా గణేష్ విగ్రహాల నిమజ్జనాల్లో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు వెంటనే తాత్కాలిక పునరుద్దరణ పనులు చేపట్టాలన్నారు. వ్యవసాయ పంటనష్టం అంచనాలు రూపొందించేటపుడు అవసరమైతే డ్రోన్లను వినియోగించాలన్నారు. చెరువులు, వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నందున వాటి వద్ద పహారా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్‌ఒకు అందజేశారు. తాగునీరు కలుషితం కాకుండా అన్ని తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

జిల్లాలో ముమ్మరంగా సహాయక చర్యలు

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మురికి కాల్వల్లో పూడికతీత పనులు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా వీధులను పరిశుభ్రం చేసారు. తాగునీరు కలుషితం కాకుండా రక్షిత నీటి సరఫరా పథకాల ట్యాంక్ లను క్లోరినేషన్ చేసారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేసారు. పోలీస్, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో రోడ్లు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం అధికంగా వున్నా చోట ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పహారా ఏర్పాటు చేశారు.

గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు

ఎస్‌పి వకుల్ జిందాల్

పోలీసుస్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-గంట్యాడ

గంజాయి రవాణ, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. సోమవారం గంట్యాడ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషనును పరిశీలించారు. పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న వాహనాలను పరిశీలించి, ఆయా వాహనాలు ఏ కేసులోనిది తెలిసే విధంగా లేబుల్స్ ను ఏర్పాటు చెయ్యాలని, రికార్డు మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రికార్డులు, సిడి ఫైల్స్ ను తనిఖీ చేసారు. అనంతరం, స్టేషనులో క్రైమ్ చార్ట్ పరిశీలించి, పోలీసు స్టేషను పరిధిలో రహదారి ప్రమాదాలు ఎక్కడ ఎక్కువ జరుగుతున్నది, బ్లాక్ స్పాట్స్ ఎక్కడ ఉన్నది ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు గంట్యాడ పోలీసులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల, కొత్త చట్టాలు, మహిళల భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేరాల నియంత్రకు పగలు, రాత్రి బీటులను వేయాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బంది తరుచూ తమకు కేటాయించిన దత్తత గ్రామాలను సందర్శించి, గ్రామంలో శాంతిభద్రతల పరిస్థితులను తెలుసుకొని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గంజాయి రవాణ, విక్రయం, వినియోగం జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, గంజాయి కేసుల్లో ఎవరైనా పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి, మరింత లోతుగా దర్యాప్తు చేసి, గంజాయి మూలాలను వెలికి తీయాలని అధికారులను ఆదేశించారు. వాహన తనిఖీలు,రాత్రి గస్తీ సమయాల్లో అనుమానస్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల వేలి ముద్రలను మొబైల్ ఫింగర్ ప్రింట్ చెక్ డివైజ్ తో తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ కెకెవి విజయనాథ్, గంట్యాడ ఎస్ఐసాయికృష్ణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను సోమవారం ఎమ్మెల్యే పి. అదితి గజపతిరాజు అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఎల్ఐసి బిల్డింగ్ వద్ద ఉన్న పెద్ద చెరువు అవుట్ ఫ్లో ప్రాంతాన్ని పరిశీలిం చారు. ఆ తర్వాత వినాయక నగర్ ప్రాంతాన్ని, తర్యాత పద్మావతి నగర్ ఫస్ట్ లైన్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఐస్ ఫ్యాక్టరీ వద్ద ధర్మపురి రోడ్డును పరిశీలించారు. 36వ డివిజన్ వి.టి. అగ్రహారం మజ్జిపేట రోడ్డులో వర్షాల కారణంగా కూలిపోయిన ఇంటిని పరిశీలించారు మరియు బాధిత కుటుంబాన్ని పరా మర్శించారు. అనంతరం 44వ డివిజన్ అయ్యన్నపేట రిజిస్ట్రార్ ఆఫీస్ జంక్షన్ లో గల నీటి ప్రవాహ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజులుగా విజయనగరంలో అధిక వర్షపాతం కురవడం వలన కాలువలు పొంగిపోవడం, , ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వెంటనే స్పందించిన అధికారులు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమల రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మధుసూధనరావు, అమ్మాజీ రావు, డిఇ అప్పారావు, టిపిఆర్ఒ సింహాచలం, టిడిపి నాయకులు ఐవిపి రాజు, కనకల మురళీమోహన్, ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిపేటలో కూలిపోయిన ఇంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అదితి

రెండున్నర కేజీలు గంజాయి స్వాధీనం

బొండపల్లి : మండలంలోని గొట్లాం రైల్వే స్టేషన్ దగ్గర సోమవారం సాయంత్రం నలుగురు వ్యక్తులనుండి రెండున్నర కేజీలు గంజాయి స్వాధీనం నిందితులను ఎస్ ఐ యు.మహేష్ అరెస్ట్ చేసినట్లు బొబ్బిలి డిఎస్‌పి పి ..శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ గొట్లాం రైల్వే స్టేషన్ దగ్గర విజయ నగరానికి చెందిన ఫణీంద్ర పట్నాయక్, అల్లు సాగర్, సరోజ్, పటేల్ నుండి రెండున్నర కేజీలు గంజాయి ఒక కత్తి, రెండు మొబైల్ లు, రూ.6వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆస్పత్రి వద్ద ధర్నా చేస్తున్న నర్సులు

115 జీవోకు నిరసనగా నర్సుల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరంకోట

తమకు నష్టం కలిగించే 115 జీవోను రద్దు చేసి నోటిఫికేషన్ ద్వారా స్టాఫ్ నర్సు పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ నర్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం జిల్లా కేంద్రాసప్రతి వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 115 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మూడున్నరేళ్ల జిఎన్ఎం కోర్సు, నాలుగేళ్ల బిఎస్‌సి నర్సింగ్ కోర్సులు చదివి కొంతకాలంగా ప్రభుత్వాసుపత్రిలో సేవలు చేస్తున్నామని, ఇప్పుడు తమను కాదని సచివాలయాల్లో పనిచేస్తున్న ఎఎన్ఎంలను ఇక్కడ స్టాఫ్ నర్సులుగా నియమించేందుకు జీవో ఇవ్వడం అన్యాయమని అన్నారు. చిన్న చదువులు చదివిన వారికి పెద్ద ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో ప్రస్తుతం చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేశాకే మిగతా వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఎఎన్ఎం టు జిఎన్ఎంగా చేరిన వారికి స్టాఫ్ నర్సులుగా ఉద్యోగోన్నతి కల్పించకూడదని డిమాండ్ చేశారు. ఇఇ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు కంది వెంకట్రావు, వరలక్ష్మి, ప్రశాంతి, సంధ్యారాణి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు

- నాగావళి నది, వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే కోండ్రు
- మూడో రోజూ జలదిగ్బంధంలోనే కార్యాలయాలు
- దోసరి గ్రామానికి నిలిచిన రాకపోకలు
- పంట నష్టాలను అంచనా వేస్తున్న అధికారులు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీ అధికారులను ఆదేశించారు. మండలంలోని సంకిలి, బొడ్డవలస నాగావళి నది వరద గట్టు, సాయన్న ఛానల్ కాలువలు దెబ్బతిన్నాయని, తక్షణమే పనులు జరిపి ఆదుకోవాలని రైతులు నారు జనార్దన రావు, గంగ కృష్ణారావు, కె.రమణ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు కోరారు. దీంతో ఆయన సోమవారం సంకిలి, ఆర్ ఆమదాలవలస, రేగిడి గ్రామాల వరద, ముంపు గురైన పంటలను పరిశీలించారు. సంకిలి నాగావళి నది శివాలయం నుంచి రెండు కిలోమీటర్ల మేర బ్రిటిష్ నాటి వరదగట్టు అల్లంగా ఉన్నాయని ఇక్కడ గండి కొడితే ఛాయన్న ఛానల్, వాటి పిల్ల కాలువలతో పాటు రేగిడి, సంతకవిటి మండలాల 11,600 ఎకరాల సాగుభూములు పోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యేకు రైతులు వివరించారు. సాయన్న చానక్కకు ఆధునీకరణ పనులు చేపట్టాలని కోరారు. ప్రస్తుత వరదలకు పంటలు ముంపునకు గురయ్యాయని రైతులను ఆయనకు, నష్టపరిహారం ఇప్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గెడ్డ ఉధృతిగా ఉండటంతో ట్రాక్టర్‌లో ప్రయాణించి పంట నష్టం అంచనా వేశారు. యుద్ధ ప్రాతిపదికన వినతి వారీగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయశాఖ ఏడి చంద్రరావు, తహశీల్దార్ ఎల్లారావు, ఎంపిడిఒ శ్యామల కుమారి, ఎఇ మురళీ కృష్ణ, ఎపిఎం గోవిందరావులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, కర్నేన మహేశ్వరరావు, మామిడి రామగోపాల్, పాల్గొన్నారు.

మూడో రోజు జల దిగ్బంధం

ఎడతెరిపి లేని వర్షాలు కారణంగా సాలూరు నుంచి ప్రవహించే ఆకులోవ కట్టగెడ్డ ఉధృతిగా ప్రవహించడంతో లోతట్టులో ఉన్న రేగిడి గ్రామానికి సోమవారం కూడా ఉధృతి కొనసాగుతోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గ్రామ పెద్ద వరద ఉధృతికి ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ, పశువైద్య కేంద్రాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు జల దిగ్బంధంలో మూడు రోజులుగా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ ఉద్యోగులు ఈ కాలువ మీదుగా ప్రయాసంతో విధులకు చేరారు. కుల లోవ కట్టగెడ్డ ఉధృతి వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తుండటంతో ఇక్కడ లోతట్టు లో ఉన్న ఆర్ ఆమదాలవలస, రేగిడి, తునివాడ, వెంకంపేట, చెలికానివలస, చిన్నయ్య పేట గ్రామాల రైతుల వరి, చెరకు పంటలు నీటిలోనే ఉన్నాయి.

పంటలను పరిశీలించిన అధికారులు

ఆర్ ఆమదాలవలస, రేగిడి గ్రామాల్లో నీటమునిగిన వరి, చెరకు పంటలను మండల ప్రత్యేకాధికారి కళ్యాణ్ చక్రవర్తి, తహశీల్దార్ ఎల్లారావు, ఎంపిడిఒ శ్యామల కుమారి, ఎపిఎం గోవిందరావు, పరిశీలించారు.

రేగిడి: ట్రాక్టర్‌పై నుంచి ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

కొత్తవలస: మండల కేంద్రంలోని ముంపునకు గురైన ప్రాంతాలను ప్రత్యేకాధికారి బోని రామానందం, ఎంపిడిఒ పద్మజ, ఇఒపిఆర్‌డి ధర్మారావు, సిబ్బంది సోమవారం పరిశీలించారు. కొత్తవలస జంక్షన్, ఎస్.కోట రోడ్డు మార్గంలో గల సామిల్లు, పెట్రోల్ బంకు ఏరియాలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇళ్లలోనే వర్షపు నీరు

కాలువల ఆక్రమణ లే కారణం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రెండు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు విజయనగర లోని పెద్ద చెరువు దిగువ భాగంలో ఉన్న వినాయక నగర కాలనీ లో వరద నీరు చేరి నిల్వ ఉంది. ప్రధానంగా పెద్ద చెరువు నుంచి కాలువ వెంట వెళ్లే నీరు కాలువకు ఇరువైపులా ఆక్రమణలు కారణంగా వినాయక నగర్ ఆరెకె అపార్ట్మెంట్ లోకి చేరింది. సోమవారం ఉదయం నగర పాలక సిబ్బంది ఆ అపార్ట్మెంట్ లో ఉన్న నీటిని తొలగించే ప్రయత్నం చేశారు. అయినా ఇంకా నీరు ఉంది. అపార్ట్మెంట్ వాసులు బయటకు వచ్చేందుకు, వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా నీటిని బయటకు పంపించారు. ప్రధానంగా కాలువ, ఆ ప్రాంతంలో ఉన్న కల్వర్టు కూడా చిన్నది కావడం వలన నీరు ఫ్లో ఎక్కువ కావడంతో రోడ్డుపైకి, ఇళ్లలోకి వచ్చేసింది. కాలువకు ఇరువైపుల ఇళ్ల నిర్మించడం ఈ పరిస్థితి నెలకొనడానికి స్థానికులు అంటున్నారు. మరోవైపు పాల్‌నగర్ దాటాక అయ్యన్నపేట దుప్పాడ జంక్షన్ వద్ద నేషనల్ స్కూల్ దగ్గర కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు చెరువులోకి వెళ్లేందుకు సమస్యగా మారింది. కెవిఎల్ పురం, కామాక్షి నగర్ కాలనీల నీరు కూడా అదే ప్రాంతం నుంచి అక్కడ ఉన్న చెరువులోకి వెళ్ళాల్సి ఉంది. ఇటీవల కాలంలో ఇళ్లు, షాపులు నిర్మించడం, కాలువలు లేకపోవడం వలన చెరువులోకి నీరు చేరేందుకు ఇబ్బందిగా మారింది. లే అవుట్ లు వేసి వర్షపు నీరు చెరువులో చేరేందుకు మార్గం ఇవ్వకపోవడం వలన నీరు రోడ్డు మీద కు వచ్చేస్తుంది.

దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను సహాయ కమిషనర్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఇతర సిబ్బంది పరిశీలించి తక్షణ మరమ్మతు పనులను చేపట్టారు. సోమవారం ఉదయం పెద్ద చెరువు అవుట్ ఫ్లో పరిస్థితిని గమనించిన అధికారులు నీటి ఉధృతి తగ్గినట్లు గుర్తించారు. ఎల్ఐసి కార్యాలయం ఎదురు గా ఉన్న కాలువల్లో గుర్రపు డెక్కను బుల్డోజర్‌తో తీయించి, నీరు కిందకు వెళ్ళే లా చేపట్టిన పనులను పర్యవేక్షించారు. బుచ్చన్న కోనేరు ప్రాంతంలో శిథిలమైన ఇంటిని పరిశీలించారు. శాంతినగర్ లో గత రెండు రోజులగా కురిసిన భారీ వర్షాల వల్ల కూలిన పాత భవనం గోడను జెసిబి సహాయంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగించారు. తోటపాలెం నాయుడు కాలనీ పైడిమాంబ టవర్స్ వద్ద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న వర్షపు నీరు ఇళ్లల్లోకి వెళ్లడాన్ని గమనించి గుర్రపు డెక్కలను జెసిబి యంత్రంతో తొలగించి వేశారు. సిరత్ చెరువు నీరు బయటకు రాకుండా మట్టి ఎత్తును జెసిబి సహాయంతో పెంచారు. 43వ డివిజన్ నేషనల్ స్కూల్ ప్రాంతంలో నిలిచిన వర్షపు నీటిని జెసిబి సహాయంతో తొలగించి వేశారు. నగరంలో ధర్మపురి ప్రాంతంలో ఉన్న చెరువులు,అయ్యన్న పేట వద్ద ఉన్న చెరువులను పరిశీలించారు.

ఎల్ఐసి భవనం వద్ద కాలువలో గుర్రపు డెక్కను తొలగిస్తున్న అధికారులు

ఆమె మాట్లాడుతూ వర్షాలు కారణంగా పిలక దశలో వరి పంట నీట మునిగితే వెంటనే నీటిని కాలువల ద్వారా బయటకు పంపాలన్నారు. అనంతరం యూరియా, పోటాష్ 30కేజీలు చొప్పున ఎకరాకు వేసుకోవాలని, తెగులు కనిపిస్తే కార్బెండిజిమ్ మాంకోజెబ్ఏ 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఆకుముడత పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గ్రానుల్స్ 8కేజీలు ఎకరాకు వేసుకోవాలన్నారు. దోమపోటు నివారణకు ప్రైఫెనోఫోస్ లేదా క్లోరి పైరిఫాస్ మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ నాగరాజు, విఎఎ శ్యాంకుమార్ పాల్గొన్నారు.

వరదనీరు నిల్వ లేకుండా చర్యలు

బొబ్బిలి: రోడ్లు, నివాస ప్రాంతాల్లో వరదనీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి ఆదేశించారు. విస్తారంగా వర్షాలు కురవడంతో సోమవారం ఆమె మున్సిపాలిటీలో పర్యటించారు. జయప్రకాష్ పాఠశాల రోడ్డులో కాలువ బ్లాక్ అవ్వడంతో జెసిబితో తొలగించారు. రోడ్లు, నివాస ప్రాంతాల్లో వరదనీరు నిల్వ లేకుండా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీను ఆదేశించారు. తాగునీటి సరఫరాను పరిశీలించి నాణ్యతను పరీక్షించారు. సీజనల్ వ్యాధులు నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలను కోరారు. వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలని ప్రజలను కోరారు. ఆమెతో టిపిఒ వరప్రసాద్, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న పూల్ బాగ్ రోడ్డు

మున్సిపాలిటీలోని పూల్ బాగ్ రోడ్డు చెరువును తలపిస్తుంది. ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి శ్రీదాడితల్లి ఆలయం వరకు పూల్ బాగ్ రోడ్డు రాజా కళాశాల, గాయత్రి జూనియర్ కళాశాల, గొల్లవీధి సమీపంలో రోడ్డుపై పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. రోడ్డుపై ఉన్న గోతులలో వరదనీరు చేరడంతో చెరువులను తలపిస్తుంది. గోతులలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు దిగడంతో లోతు తెలియక పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రహదారిపైకి గెడ్డ నీరు

రాజాం: మండలంలోని ఆగూరు, అమరం మీదుగా దోసరి గ్రామానికి వెళ్లే రహదారి పైనుంచి గెడ్డ నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో అధికారులు వెంటనే స్పందించి గెడ్డి ముడదాం మీదుగా దారి మళ్ళించారు. గెడ్డ వాగు ప్రవాహం ఎక్కువ ఉండడంతో అక్కడికి స్థానిక తహశీల్దార్ కృష్ణంరాజు, సిఐ అశోక్ కుమార్, ఆర్ఐ విద్యాసాగర్ వరద ప్రాంతాన్ని సందర్శించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గ్రామస్తులకు, వాహనదారులకు పలు సూచనలు చేశారు.

బ్రిడ్జిని తాకుతూ ప్రవహిస్తున్న సారధి గెడ్డ

రాజాం 6వ వార్డు సారధి, రాజాం మధ్యన ఉన్న సారధి గెడ్డ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతుంది. సోమవారం రాజాం, సారధి గ్రామాల మధ్య ఉన్న ఈ గెడ్డ బ్రిడ్జిని తాకుతూ ప్రవహించింది. భారీ వర్షాలు కురుస్తున్న కారణంతో ఎప్పుడూ లేనంతగా బ్రిడ్జికి ప్రవాహం తాగుతుండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

నదులు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల: భారీ వర్షాల నేపథ్యంలో నదులు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పీరుబండి సుదర్శనరావు తెలిపారు. సోమవారం ఆయన భారీ వర్షాల నేపథ్యంలో రామ తీర్థం జంక్షన్ చంపావతి నది, చెరువులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురవడం వల్ల చెరువులు, నదుల్లో వరద ఉధృతి పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతుగా ఉన్న చెరువులు, వాగులు, నదుల్లో దిగి ప్రమాదం తెచ్చుకోవద్దని కోరారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

మునిగిన పంటలో కాలువల ద్వారా నీటిని తరలించాలి

పంట నీట మునిగితే కాలువల ద్వారా నీటిని బయటకు తరలించాలని ఎఒ ఎం. పూర్ణిమ సూచించారు. సోమవారం ఆమె కొత్తపేట, సీతారామునిపేట గ్రామాల్లో వరి పంటను పరిశీలించారు.

150 ఎకరాల్లో పంట నష్టం

పూసపాటిరేగ: మండలంలోని రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు సుమారు 150 ఎకరాలు వరి పంట నీట మునిగినట్లు వ్యవసాయాధికారి నీలిమ తెలిపారు. కుమిలిలో 83 ఎకరాలు, చౌడువాడలో 33 ఎకరాలు, గోవిందపురంలో 25 ఎకరాలు, చల్లవానితోటలో 8 ఎకరాలు నీట మునిగిందన్నారు.

బొబ్బిలిరూరల్ : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు 13 హెక్టార్లలో వరి పంటకు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు వేశామని వ్యవసాయ శాఖ ఎడి యం.శ్యాంసుందర్ తెలిపారు. నారాయణప్పవలసలో పత్తి పంటకు పాక్షికంగా నష్టం వాటిల్లి నట్లు తెలిపారు. యం.పనుకువలసలో ఇసుక మేటలు వేశాయని తెలిపారు. పూర్తిగా క్షేత్ర స్థాయి విరాలు అనంతరం పూర్తి వివరాలు తెలియ జేస్తామన్నారు.

భోగాపురం: గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎస్‌పి గోవిందరావు

చెరువు గండిని పరిశీలించిన డిఎస్‌పి

భోగాపురం: మండల కేంద్రంలోని మంచినీటి కోనేటి గండిని డిఎస్‌పి ఆర్ గోవిందరావు సోమవారం పరిశీలించారు. వర్షాలకు ఈ కోనేరు పూర్తిగా నిండడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ చెరువుకు గ్రామ పెద్దలతో పాటు అధికారులు చిన్న గండి కొట్టారు. ఈ నీరు గ్రామం వైపు వెళ్తుండడంతో ఏమైనా ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందేమోనని పరిశీలించి వెళ్లారు. అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. సిఐ ప్రభాకర్ సిబ్బంది ఉన్నారు.

గెడ్డను పరిశీలించిన టిడిపి నాయకులు

చేపల కంచేరు తీరంలో బీచ్‌కి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని మత్స్యకారులు టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సోమవారం ఆ గెడ్డను పరిశీలించారు. మత్స్యకారులు గ్రామంలో గెడ్డ అడ్డుగా ఉన్నదని దాన్ని దాటి వెళ్ళటం కష్టంగా ఉందని పరిష్కారం చూపాలని కోరారు. ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి అరజల్ల ఎర్రోడుతాత, టిడిపి నాయకులు మైలపల్లి ఎల్లాజి, మత్స్యకారులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM

I.P. 13 /2024

Between :

1. Vadapalli Venkata Ramana, S/o Krishnarao, aged 50 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District - 535 003.
2. Vadapalli Janaki, W/o Venkata Ramana, aged 44 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, VizianagaramDistrict - 535 003.
3. Vadapalli Rajesh, S/o Venkata Ramana, aged 25 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District - 535 003.
4. Vadapalli Uday Kiran, S/o Venkata Ramana, aged 23 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District - 535 003.
... **Petitioners**

And :
Lenka Narayana and 58 Others ... **Respondents**

NOTICE TO RESPONDENTS

1. Lenka Narayana , S/o Lenka Narayanappadu, Hindu, aged about 55 years, residing at Pedda Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
2. Bobbadi Chandra Rao, S/o Bobbadi Appalanaidu, aged about 40 years, Hindu, residing at Main road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
3. Bobbadi Bangaru Lakshmi, W/o Bobbadi Chandra Rao, aged about 35 years, Hindu, residing at Main road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
4. Bobbadi Appalanaidu, S/o Bobbadi Satyam, aged about 65 years, Hindu, residing at Main road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
5. Bobbadi Lakshmana, S/o Bobbadi Satyam, aged about 60 years, Hindu, residing at Kotha Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
6. Lenka Ramana, S/o Lenka Satyam, aged about 32 years, Hindu, residing at Bepula Doddi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
7. Lenka Nagaraju, S/o Lenka Krishna, aged about 36 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
8. Bogi Papunaidu, S/o Bogi Kistamma, aged about 30 years, Hindu, residing at Bogi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
9. Tallapudi Janardhana, S/o Tallapudi Satyam, aged about 60 years, Hindu, residing at Gotlam, Bondapalli Mandal, Vizianagaram District.
10. Kunuku Sanyasirao, S/o Kunuku Suri Apparao, aged about 45 years, Hindu, residing at Main road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
11. Kunuku Adinarayana, S/o Kunuku Suri Apparao, aged about 40 years, Hindu, residing at Main road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
12. Balagam Appanna, S/o Somulu , aged about 65 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
13. Kondru Marayya, S/o Kondru Appalaswamy, aged about 70 years, Hindu, residing at Main Road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
14. Danana Damayanthi, W/o Danana Ramunaidu, aged about 45 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
15. Bogi Gaddimnaidu, S/o Bogi Suri, aged about 55 years, Hindu, residing at Lenka Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
16. Siriparapu Krishna, S/o Siriparapu Suri, aged about 70 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
17. Kandhi Appalakonda, W/o Kandhi Appalanaidu, aged about 45 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
18. Tumpilli Ramalakshmi, W/o Tumpilli Kittarao, aged about 30 years, Hindu, residing at Lenka Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
19. Gandreddi Suresh, S/o Gandreddi Krishna, aged about 32 years, Hindu, residing at Main Road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
20. Kalisetti Lakshmi, W/o Kalisetti Ramunaidu, aged about 56 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
21. Lenka Butchinaidu, S/o Lenka Sanyasi, aged about 35 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
22. Danana Suramma, W/o Danana Sanyasi , aged about 60 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
23. Kalisetti Somulu, S/o Kalisetti Appanna, aged about 70 years, Hindu, residing at Bepula Doddi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
24. Paili Satyam, S/o not known, aged about 60 years, Hindu, residing at Kunuku Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
25. Volireddy Damayanthi, W/o Volireddy Rambabu, aged about 35 years, Hindu, residing at Kotha Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
26. Bogi Satyam, S/o Bogi Appalanaidu, aged about 60 years, Hindu, residing at Bogi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
27. Kella Srinu, S/o Kella Kittamma, aged about 37 years, Hindu, residing at Kotha Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
28. Kondru Ramana, S/o Kondru Marayya, aged about 35 years, Hindu, residing at Main Road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
29. Majji Ramana, S/o Majji Appalanaidu, aged about 55 years, Hindu, residing at Pedda Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
30. Illapu Adinarayana, S/o Illapu Ramulu, aged about 56 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
31. Attada Ramunaidu, S/o Attada Krishna, aged about 35 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
32. Pathivada Appayyamma, W/o Pathivada Krishna, aged about 52 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
33. Kalisetti Ramana, C/o Kalisetti Appayamma, aged about 55 years, Hindu, residing at Pedda Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District
34. Kondru Appalaswamy, S/o Kondru Marayya, aged about 34 years, Hindu, residing at Main Road, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
35. Lenka Papamma, W/o Lenka Adinarayana, aged about 62 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
36. Bogi Ramulu, S/o Bogi Kristamma, aged about 72 years, Hindu, residing at Bogi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
37. Lenka Ramana, S/o Lenka Satyam, aged about 52 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
38. Lenka Satyanarayana, S/o Lenka Ramulu, aged about 50 years, Hindu, residing at Lenka Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
39. Balagam Satyam, S/o Balagam Kotipalli, aged about 61 years, Hindu, residing at Kunuku Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
40. Bogi Ramu, S/o Bogi Krishna, aged about 55 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
41. Kella Narayanappadu, S/o Kella China Appanna, aged about 70 years, Hindu, residing at Bogi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
42. Kunchada Suramma, W/o Kunchada Narayana, aged about 75 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
43. Siriparapu Suribabu, S/o Siriparapu Krishna, aged about 42 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
44. Moidha Mangamma, W/o Moida Sanyasappadu, aged about 40 years, Hindu, residing at Pedda Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
45. Attada Lakshmana, S/o Attada Appanna, aged about 62 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
46. Ronkana Satyam, S/o Ronkana Suri, aged about 56 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
47. Lenka Lakshmi, W/o Lenka Ramana, aged about 55 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
48. Kalipilli Pydiraju, S/o Kalipilli Krishna, aged about 46 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
49. Gandreddi Satyavathi, S/o Gandreddi Krishna, aged about 62 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
50. Kandhi Appalanarayana, S/o Kandhi Appanna, aged about 65 years,Hindu, residing at Pedda Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
51. Sarika Appalanaidu, S/o not known, aged about 29 years, Hindu, residing at Kunuku Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
52. Balagam Madhava, S/o not known, aged about 35 years, Hindu, residing at Kunuku Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
53. Boddala Murali, S/o Boddala Ramamurthy, aged about 39 years, Hindu, residing at Main Road, Dwarapudi, Vizianagaram Mandal, Vizianagaram District.
54. Kella Santosh, S/o Kella Somu Naidu, aged about 35 years, Hindu, residing at Main Road, Dwarapudi, Vizianagaram Mandal, Vizianagaram District.
55. Bogi Ramana, S/o Bogi Satyam, aged about 52 years, Hindu, residing at Bogi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
56. Hiranandani Financial Services, near RTC Complex, Vizianagaram.
57. Pathivada Appayyamma, W/o Pathivada Satyam, aged about 58 years, Hindu, residing at Kandhi Veedhi, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
58. Althi Pydiraju W/o Althi Adinarayana, aged about 35 years, Hindu, residing at B.C. Colony, Gunkalam Village, Vizianagaram Mandal, Vizianagaram District.
59. Bali Venkata Lakshmi, W/o Bali Apparao, aged about 55 years, Hindu, residing at Garudabilli Village, Bondapalli Mandal, Vizianagaram District.

పై నెంబరు ఐ.పి. 13/2024లో పిటీషనర్లు ఇందలి రెస్పాండెంట్ల వద్ద నుండి ఋణములు తీసుకొని దరిమిలలా దివాలా తీసినందున, అందుకు పిటీషనర్లు తమను ఇన్ సాల్వెంట్ వ్యక్తులుగా ధృవీకరించమని కోరుచూ పై వ్యాజ్యము దాఖలు చేయగా సదరు వ్యాజ్యమును పై కోర్టు వారు **27-09-2024వ తేదీకి** వాయిదా వేసియున్నారు. కనుక ఎవరికైనా పైన పేర్కొన ఐ.పి. విషయంలో ఏ విధమైన ఆక్షేపణలు వున్న యెడల వారందరూ పై కోర్టు వారి ఎదుట **27-09-2024వ తేదీన ఉదయం 10 గం 30 ని.లకు** హాజరై తమ తమ ఆక్షేపణలను తెలుపుకోవలసిందిగా ఇందుమూలముగా అందరికీ తెలియజేయడమైనది.

విజయనగరం **శ్రీ కె.ఎస్.సురేష్‌కుమార్, శ్రీమతి వి.ఆర్. ఝాన్సీ** అడ్వకేట్స్, విశాఖపట్నం.
తే: 09-09-2024 మరియు **శ్రీ కె.ఫల్గుణరావు,** అడ్వకేట్, విజయనగరం సెల్: 99662 48215

పోడు పట్టాలివ్వాలని గిరిజనుల వినతి

శృంగవరపుకోట: మండలంలోని కొండమల్లిపూడి గ్రామానికి చెందిన గిరిజనులు తమకు పోడు పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలంటూ సోమవారం పట్టణంలోని డిప్యూటీ తహశీల్దార్ భరత్ కుమార్‌కు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు మహేష్ మాట్లాడుతూ తాత తండ్రుల నుంచి పోడు వ్యవసాయం చేసుకుంటూ 16 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని సాగు చేస్తున్న భూమికి నేటికీ పట్టాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, 16 గిరిజన కుటుంబాలకు సాగు చేసుకుంటున్న భూమికి పోడు పట్టాలిచ్చి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యను పరిష్కరించకుంటే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులతో వర్చువల్ సమావేశం

మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్

రాజాం: స్థానిక కోర్టు ఆవరణంలో సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులతో సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ వర్చువల్ సమావేశం నిర్వహిం చారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 14న జరగ బోయే లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూ లమైన అన్ని క్రిమినల్, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించు కోవాలన్నారు. ఈ అవకాశాన్ని కక్షదారులు వినియోగించుకోవాలని కోరారు. సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్ట్ ఫీజు కూడా వాపస్ ఇస్తారని తెలిపారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి పి.యస్.వి.బి. కృష్ణసాయి తేజ, పబ్లిక్ ప్యాసిక్యూటర్ కె. సూర్య కుమార్, రాజాం టౌన్ సిఐ కె. అశోక్ కుమార్, ఎక్సైజ్ సిఐ బి.శ్రీధర్, ఎక్సైజ్ ఎస్ఐ ఎస్. చంద్రశేఖర్, రాజాం, సంతకవిటి, ఆర్.ఎ.వలస పోలీస్ సిబ్బంది, రాజం ఎక్సేంజ్ సిబ్బంది పాల్గొన్నారు

తీర ప్రాంత గ్రామాల్లో డిఎంహెచ్ఒ పర్యటన

భోగాపురం : మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి భాస్కరరావు సోమవారం సాయంత్రం పర్యటించారు. ముక్కాం, చేపల కంచేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించారు. భారీ వర్షలు కారణంగా మంచి నీరు కలుషితమవుతుందని నీటిని మరుగబెట్టుకుని తాగాలని గ్రామస్తులకు వివరించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అంటువ్యాధుల నివారణకు కావలిసిన మందులు వైద్య శిబిరల్లో ఉన్నది లేనిది పరిశీలించి పోలిపల్లి వైద్య సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యాధికారులు వెంకటేష్, బి. దివ్య ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

బొబ్బిలి: పట్టణంలోని బజారు, చినబజారులో ఉన్న చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే బేబినాయన గొడుగులు పంపిణీ చేశారు. రోడ్డు పక్కన ఎండ, వర్షంలో వ్యాపారం చేయడంలో రక్షణ కోసం గొడుగులు కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు బేబి నాయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

డెంకాడ: నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, టిడిపి సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజును ఆయన స్వగృహంలో సోమవారం బేటీ అయ్యారు. ఈ సమావేశంలో చింతలవలస, బొడ్డవలస మాన్సాస్ ట్రస్ట్ భూముల గురించి చర్చించారు. ఈ భూములపై కొనసాగుతున్న వివాదాలను పరిష్కరించడం కోసం ఇరువురు చర్చించినట్లు తెలిస్తోంది. రామతీర్థం దేవాలయానికి సంబంధించిన సమస్యలపై కూడా చర్చించారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి అశోక్ పలు సూచనలు చేశారు.

ఉచితంగా పశువులకు వ్యాక్సిన్

రేగిడి: మండలంలోని కొండవలస గ్రామంలో డిపో యూత్ ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు ఉచితంగా రేబిస్ వ్యాక్సినేషన్ పశువైద్యాధికారి రాము వేశారు. ఈ శిబిరంలో 152 వివిధ రకాల పశువులకు వ్యాక్సినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైన పశువులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. తమ డిపో యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని సేవా కార్యక్రమాలతో పాటు పలు గ్రామాల్లో పేదలను ఆదుకుంటున్నామని యువత తెలిపారు.

తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నగర పంచాయతీలో పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ బంగారు సరోజినీ సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో తుపాను నేపథ్యంలో కమిషనరు టివిఎస్ విశ్వేశ్వర రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.ఉమాభాస్కర్, ఎఇలు, సచివాలయ సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుపాను కారణంగా నగర పంచాయతీలో పారి శుధ్యం, తాగు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగర పంచాయతీ పరిధిలో చెరువులు, నదీ పరివాహక ప్రాంతాల వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. కాగా అత్యవసర పరిస్థితుల్లో సంబందిత సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

తెర్లాం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో ఎలాంటి పరిస్థితి ఉందని ఆరా తీశారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి క్లోరినేషన్ చేయించాలన్నారు. ఈ వరదల వల్ల విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తక్షణమే కార్యదర్శులు వీధుల, కాలువల్లో క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి నీలిమ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సరోజిని

వరద బాధితులకు అండగా ఉండాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బొబ్బిలి

విజయవాడ వరద బాధితులకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే బేబినాయన పిలుపునిచ్చారు. కోటలో సోమవారం ఆయన మాట్లాడుతూ విజయవాడను వరదలు ముంచెత్తడంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిందన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలు, ఉద్యోగులు సిఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు ఇచ్చి అండగా ఉండాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.

మెప్మా ఉద్యోగులు, సభ్యులు విరాళం

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు మెప్మా ఉద్యోగులు, సభ్యులు రూ. లక్షా 35వేల 443 విరాళం అందజేశారు. చెక్కును ఎమ్మెల్యేలు బేబినాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు రాజాకు మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, మెప్మా ఉద్యోగులు, సభ్యులు అందజేశారు.

సిఎం సహాయ నిధికి రూ. లక్ష విరాళం

వరద బాధితులను ఆదుకునేందుకు సిఎం సహాయ నిధికి కారాడ గ్రామానికి చెందిన క్లౌడ్ జెట్ట టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ పి.రామకృష్ణ రూ. లక్ష విరాళం ఇచ్చారు. చెక్కును మాజీ ఎమ్మెల్యే తెంటు రాజాతో కలిసి ఎమ్మెల్యే బేబినాయనకు సోమవారం అందజేశారు. విరాళం ఇచ్చిన రామకృష్ణను బేబినాయన, రాజా అభినందించారు. బాధితులకు అండగా ఉండాలని దాతలను కోరారు.

వరద బాధితులకు సహాయం చేద్దాం

వరదలతో సర్వం కోల్పోయిన విజయవాడ వాసులకు అందరం అన్ని విధాలా సహాయం అందించాలని గాంధీ స్మారక నిధి అధ్యక్షుడు యం.విజయ మోహన్ రావు పిలుపు నిచ్చారు. పాత బొబ్బిలిలో సోమవారం స్మారక నిధి సభ్యులతో కలసి గ్రామంలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి.సురేష్, కె. సాయి, కె.రవి, అలజంగి శ్రీను, పి.శ్రీను, కె.సంతు, వి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడాపోటీలు

ప్రజాశక్తి-చీపురుపల్లి

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలు సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ టెన్నికాయిట్ క్రీడాకారిణి రెడ్డి మౌనిక ఈ పోటీలను మొక్కలు నాటి ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన్‌రావు, రాష్ట్ర నాయకులు డి.రాము , జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి సూరి శ్రీను, రఘునాథరాజు, మూడు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. చెస్, బ్యాడ్మింటన్, కేరమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులంతా ఉత్సాహంగా పలు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

పలు క్రీడా పోటీలు ప్రారంభం

గజపతినగరం: యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు సందర్భంగా గజపతినగరం నియోజకవర్గం స్థాయి క్రికెట్, చెస్, క్యారం ఆటల పోటీలు గజపతినగరం బోయ్స్ హైస్కూల్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఆటల పోటీలను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ ఆటల పోటీలు ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి. ఉపాధ్యాయులంతా ఆట విడుపుగా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలిచిన ఆటగాళ్లు జిల్లా స్థాయి ఆటలలో పాల్గొంటారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అల్లు శంకర రావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.అప్పారావు, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ పి. రాంప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జివి నారాయణ, నాలుగు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. రమేష్, జగదీశ్, చంద్ర రావు, తాడెలా రమేష్, ఎ. సూరిబాబు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చీపురుపల్లి : క్రీడల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు